RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com | అక్షరనిజం నగరనిజం | తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 356 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 15 శనివారం,మార్చి,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# టాప్ 10లో మహిళ

## తొమ్మిది ర్యాంకులు పురుష అభ్యర్థులవే..

- మిగతా తొమ్మిది ర్యాంకులు పురుష అభ్యర్థులవే..
- మొదటి-50 ర్యాంకర్లలో నలుగురే మహిళలు
- గ్రూప్-3 ఫలితాల్లో పురుషులదే హవా
- 17న హాస్టల్ వెల్ఫేర్, 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ పరీక్షల ఫలితాలు

హైదరాబాద్, మార్చి 14 (నగరనిజం): టీజీపీఎస్సీ దూకుడు పెంచుతు న్నది. గ్రూప్స్ ఫలితాలను వెనువెంటనే విడుదల చేస్తున్నది. ఇప్పటికే గ్రూప్-1, గ్రూప్- 2 ఫలితాలు విడుదల చేసిన టీజీపీఎస్సీ శు క్రవారం గ్రూప్ -3 ఫలితాలు సైతం విడుదల చేసింది. హైదరాబాద్ నాంపల్లిలోని టీజీపీఎస్సీ కార్యాలయంలో ఈ మేరకు కమిషన్ చైర్మన్ బీ వెంకటేశం అభ్యర్థుల జనరల్ ర్యాంకింగ్ జాబితాను వెబ్‌సైట్‌లోకి విడుదల చేశారు. టాప్-10 ర్యాంకులు సాధిం చిన వారిలో ఒక్కరే మహిళ అభ్యర్థి కాగా, మిగతా తొమ్మిది ర్యాంకులు పురుష అభ్యర్థులవే. అలాగే టాప్-50 ర్యాంకులు సాధిం చిన వారిలో నలుగురు మాత్రమే మహిళలు. అలాగే టాప్-92 మంది ర్యాంకులు సాధించిన వారిలో పదిమంది మాత్రమే మహిళలు ఉన్నారు. గ్రూప్-3 పరీక్షను 450 మార్కులకు నిర్వహించగా.. మొదటి ర్యాంకర్ 339.239 మార్కులు, సెకండ్ ర్యాంకర్ 331.299 మార్కులు, మూడో ర్యాంకర్ 330.427 మార్కులు సాధించారు.



మహిళల్లో టాప్ ర్యాంకర్ 325.157 మార్కు లు సాధించారు. అభ్యర్థులు తమ లాగిన్ ఐడీలతో వెబ్‌సైట్‌లోకి వెళ్లి ఓఎంఆర్ షీట్లు చూసుకోవచ్చని టీజీపీఎస్సీ తెలిపింది. అలాగే 17న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులు, 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ పరీక్షల తుది ఫలితాలు విడుదల చేస్తామని ప్రకటించింది. ఇక మిగిలిన నోటిఫికేషన్లపై త్వరలోనే స్పష్టత ఇస్తామని, పరీక్షల ఫలితాలపై ఎవరూ తప్పుడు ప్రచారాలు నమ్మొద్దని సూచించింది.

# రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుదల

## ఉత్తర తెలంగాణకు ఎల్లో అలర్ట్

హైదరాబాద్, మార్చి 14 (నగరనిజం): రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు తీవ్రమవుతున్నాయి. ఈ ఏడాది మార్చిలోనే 40 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు నమోదవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. శుక్రవారం పలు జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. ఆదిలాబాద్‌లో 40.3 డిగ్రీలు, నిజామాబాద్‌లో 40.1 డిగ్రీలు నమోదయ్యాయి. గతేడాది మార్చి నాలుగో వారంలో 40 డిగ్రీలు నమోదుకాగా, ఈసారి రెండో వారంలోనే ఆ మార్క్ దాటింది. వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు తెలిపిన వివరాల ప్రకారం, రాబోయే మూడు రోజుల పాటు ఉష్ణోగ్రతలు మరో 2 నుంచి 4 డిగ్రీలు పెరిగే అవకాశముంది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఎండలు మరింత ఉధృతమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

**ఉత్తర తెలంగాణకు ఎల్లో అలర్ట్**

ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాల్లో ఎండ తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉండటంతో భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఎల్లో అలర్ట్ ప్రకటించింది. ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం



ఉందని ఐఎండీ పేర్కొంది.

**హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు**

హైదరాబాద్ సహా సెంట్రల్ తెలంగాణలో సగటు ఉష్ణోగ్రత 39 డిగ్రీలుగా నమోదవుతుండగా, కనిష్ఠ ఉష్ణోగ్రత 23 డిగ్రీలుగా నమోదవుతోంది. వడగాలులతో పాటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదుకావచ్చని వాతావరణ నిపుణులు హెచ్చరించారు.

**ఆ జిల్లాల్లో 44 డిగ్రీల శాతం అవకాశాలు**

ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో మార్చి 15, 16 తేదీల్లో 41 నుంచి 44 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ వెల్లడించింది. ఒకవేళ 44 డిగ్రీలు నమోదైతే, సంబంధిత జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేయనున్నట్టు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లడం తగ్గించాలని, తగినన్ని ద్రవ పదార్థాలు తీసుకోవాలని సూచించారు.



నగరనిజం

15 శనివారం,మార్చి,2025

# ఇంటి అద్దె చెల్లించకుండా మాయమైన కిరాయిదారు

## - ఇబ్బందుల్లో ఇంటి యజమాని-

హైదరాబాద్,మలక్‌పేట్, మార్చి, 14,(నగర నిజం) :మలక్‌పేట్ శాలివాహన నగర్‌లోని ఇంటి నెంబర్ 16-11-511/ఎఫ్/11/ఏ లో అద్దెకు ఉన్న పుస్పలేటి శ్రీనివాస్ రెడ్డి జులై 2024 నుండి మార్చి 1, 2025 వరకు అద్దె చెల్లించకుండా, ఇంటిని ఖాళీ చేయకుండా మాయమయ్యాడని ఇంటి యజమాని బలుసాని వనజ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటిని అద్దెకు తీసుకున్న శ్రీనివాస్ రెడ్డి కిరాయిని బకాయి పెడుతూ, ఎటువంటి సమాచారం లేకుండా అదృశ్యం కావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ఆమె మాట్లాడుతూ, కిరాయిదారు అడ్రస్ ఆంధ్రప్రదేశ్, అనంతపురం జిల్లా, కాకర్లపల్లి గ్రామం అని పేర్కొనగా, ఆధార్ కార్డు పరిశీలించగా హైదరాబాద్, మోహిదీపట్నం, ఎల్ఐసి కాలనీ, ఇంటి నెంబర్ 12-2-826/ఏ/26 అని ఉన్నట్లు గుర్తించారని తెలిపారు. అలాగే, ఆయన ఇచ్చిన ఫోన్ నంబర్లు పనిచేయడం లేదని చెప్పారు.

***లీగల్ నోటీసులు, పోలీసు ఫిర్యాదు :***

ఇంటిని ఖాళీ చేయించేందుకు 2025 జనవరి 25, జనవరి 30 తేదీల్లో వనజ తన అడ్వకేట్ ద్వారా లీగల్ నోటీసులు పంపించినప్పటికీ, అవి తిరిగి వచ్చాయని తెలిపారు. అనంతరం మార్చి 2, 2025న మలక్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

***ఇంటి పరిస్థితి దారుణం :***

ఇంట్లో బాల్కనీలోని వాటర్ ట్యాప్స్ లీక్ అవ్వడం వల్ల నీరు వృథా అవుతుండడంతో, ఇల్లు పాడైపోతున్నట్లు వనజ వాపోయారు. ఈ సమస్య పరిష్కారానికి స్థానిక కార్పొరేటర్ భర్త మధుసూదన్ రెడ్డి, స్థానిక నాయకులు, చుట్టుపక్కల ప్రజల సమక్షంలో, ఇంట్లో ఉన్న శ్రీనివాస్ రెడ్డి సామాన్లను ఒక గదిలో భద్రపరిచి సీల్ వేసినట్లు తెలిపారు. ఒక నెలలోపు రావాల్సిన , అద్దె బకాయిలు చెల్లించి తన సామాన్లు తీసుకుపోవాల్సిన బాధ్యత పుస్పలేటి శ్రీనివాస్ రెడ్డిదేనని, లేకుంటే తాను బాధ్యత వహించబోనని ఇంటి యజమాని బలుసాని వనజ స్పష్టం చేశారు.

# రంగుల పండుగ హోలీ మీ అందరీ జీవితాలను వియయాలతో నింపాలి

## మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి




కొల్లాపూర్ మార్చి14 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం): కొల్లాపూర్ పట్టణ కేంద్రం లో ఘనంగా హెూలీ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి. ఈ హెూలీ నాడు మీ కష్టాలన్నీ తొలగించాలని. మీ జీవితం అనందమయం కావాలని అకాంక్షిస్తూ.. ప్రజలందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కొల్లాపూర్ పట్టణ కేంద్రం లో తిరుగుతూ అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ హెూలీ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే బీరం.రామాలయం వద్ద బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి టీ తాగిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ పండుగ వేడుకలు

- జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా హెూలీ వేడుకలు
- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కి స్వయంగా వెళ్లి హెూలీ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ





నారాయణపేట,మార్చి 14, ( నగర నిజం ):శుక్రవారం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో, ఎస్పి కార్యాలయంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ జిల్లా పోలీసులతో కలిసి హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఎస్పీ క్యాంప్ కార్యాలయం నుండి సాయుధ పోలీసులతో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ బంగ్లాకు స్వయంగా వెళ్లి కలెక్టర్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పోలీస్ అధికారులకు సిబ్బందికి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచారు. అనంతరం ఎస్పి కార్యాలయానికి చేరుకొని ఎస్పీ పోలీస్ సిబ్బందితో కలిసి ఆనందోత్సవాలతో నృత్యాలు చేస్తూ, పోడి రంగులు చల్లుతూ సందడి చేశారు. అనంతరం జిల్లా ప్రజలకు, పోలీసులకు హెూలీ పంగడ శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... హెూలీ పండుగ ప్రజలందరి జీవితాల్లో సంతోషాన్ని నింపి రంగుల మాయం చేయాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఇతరులకు ఇబ్బంది కలగకుండా ప్రశాంతమైన వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలని కోరారు. ఈ సంబరాల్లో నరసింహ, శివ శంకర్, ఎస్ఐ లు నరేష్, రమేష్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హెూలీ శుభాకాంక్షలు తెలిపిన నారాయణ పేట శాసన సభ్యులు చిట్టెం పర్ణిక రెడ్డి



నారాయణపేట,మార్చి 14, ( నగర నిజం):హెూలీ పండుగ నేపథ్యంలో పల్లెలన్నీ వెన్నెల రాత్రుల్లో సాగే చిన్నారుల జాజిరి ఆటా పాటలతో, కోలాటాల చప్పుల్లతో ఉత్తేజం వెల్లివిరుస్తుందని ఎమ్మెల్యే గారు తెలిపారు. పిల్లా పెద్దా తేడా లేకుండా సింగిడి రంగుల నడుమ ఖేలీ కేరింతలతో సాగే హెూళీ, మానవ జీవితమే ఒక వేడుక అనే భావనను, ప్రకృతితో మమేకమై జీవించాలనే తత్వాన్ని మనకు అందిస్తుందని అన్నారు.

# మరికల్‌లో ఘనంగా హెూలీ పండుగ వేడుకలు

- ఆటపాటల్లో యువకులు





నారాయణపేట,మార్చి 14, ( నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో హెూలీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మరికల్ ఇంద్ర గాంధీ చౌరస్తా నుండి పెట్రోల్ బంక్ వరకు ఆటపాటలతో ర్యాలీ కార్యక్రమాన్ని భారీగా నిర్వహించారు. మక్తల్ లో నిర్వహించిన హెూలీ పండుగ వేడుకల్లో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అదేవిధంగా కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. నారాయణపేట, ధన్వాడ ఊట్కూరు నర్వ మండలాల్లోని వివిధ గ్రామాలలో హెూలీ పండుగ వేడుకలను శుక్రవారం నాడు చిన్నారులు, యువత ప్రజలు భారీ ఎత్తులో హెూలీ పండుగలో పాల్గొనడం జరిగింది.ఒకరికొకరు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## నేటి తల్లిదండ్రుల - ఉపాధ్యాయ సమావేశాలు విద్యార్థుల విద్యా ప్రమాణాల అభ్యున్నతికి బాటలు వేసేలా ఉండాలి : డిఇఓ రమేష్ కుమార్



నాగర్ కర్నూల్ జిల్లా మార్చి 14 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం): శనివారం జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించే తల్లిదండ్రుల,ఉపాధ్యాయ సమావేశాలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఇల్లు మరియు పాఠశాల జీవితాన్ని అనుసంధానించే కీలకమైన వారధిగా నిలిచేలా పేరెంట్స్- టీచర్స్ సమావేశాలను అన్ని పాఠశాలల్లో నిర్వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రయోజనం చేకూర్చే సహకార భాగస్వామ్యాన్ని పెంపొందించే విధంగా ప్రతి పాఠశాలల్లో ఈనెల 15వ తేదీ శనివారం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాలను విధిగా నిర్వర్తించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై తల్లిదండ్రులతో చర్చించి, విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు తల్లిదండ్రులకు సలహాలను సూచనలను అందజేయాలని, వారి సలహాలు సూచనలను స్వీకరించాలని డిఇఓ రమేష్ కుమార్ సూచించారు.అదేవిధంగా పదో తరగతి పరీక్షలకు హాజరయ్యి విద్యార్థుల తల్లిదండ్రులతో విధిగా చర్చించి, విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు విధిగా సమయానికి హాజరయ్యేలా, పరీక్షల రోజుల్లో దినచర్య కార్యక్రమాలను తల్లిదండ్రులకు సూచించాలన్నారు.పదవ తరగతి విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలోనే హాల్ టికెట్లను అందజేసిన పదో తరగతికి హాజరయ్యే విద్యార్థుల భయందోళనలకు గురి కాకుండా పరీక్షలకు ఎలా హాజరైతే పరీక్షలు సజావుగా రాయగలరు ఆ విధమైన అవగాహన తల్లిదండ్రుల సమక్షంలో చేపట్టాలని సూచించారు. వంటిపూటబడుల నిర్వహణలో సమయపాలన విధిగా పాటించాలని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యత ప్రమాణాలను పాటించి అందించాలని, మండల విద్యాధికారులు తమ మండల పరిధిలోని పాఠశాలలను విధిగా సందర్శించి, పాఠశాలల సమయపాలనతో కొనసాగేలా పర్యవేక్షించాలని డిఇఓ రమేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కార్మికులతో హోళీ సంబరాల్లో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ గుప్తా




హైదరాబాద్, మార్చి 14 (నగర నిజం) : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రచార కమిటీ రాష్ట్ర సహ సంయోజకులు, తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ మాజీ అధ్యక్షులు, అంతర్జాతీయ ఆర్య వైశ్య సమాఖ్య జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు , రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా హెూలీ పండుగను ఘనంగా జరిపారు. నగరంలోని నాగోల్‌లోని తన నివాసంలో గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కార్మికులతో కలిసి హెూలీ సంబరాల్లో పాల్గొన్న ఆయన, వారితో కలిసి రంగుల పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. కార్మికులు ఆయనకు రంగులు అద్దుతూ హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ, సహజసిద్ధమైన రంగులతో హెూలీ వేడుకలు జరుపుకోవాలని ప్రజలను కోరారు. హెూలీ పండుగ అన్ని వర్గాల ప్రజలను ఐక్యం చేసే పవిత్రమైన పండుగ అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అందరి జీవితాల్లో ఆనందం, వెలుగు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# వికారాబాద్‌లో అంబరాన్నంటిన హోలీ సంబరాలు

- హెూలీ సంబరాల్లో పాల్గొన్న యువతి యువకులు
- హెూలీ పండుగ స్నేహానికి సంతోషానికి ప్రతీక




వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 14 నగర నిజం : వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఘనంగా హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. హెూలీ రంగుల కేళి అంటూ పట్టణంలోని యువతి యువకులు చిన్నా పెద్ద తారతమ్మం లేకుండా అందరూ ఆనందంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వికారాబాద్ పట్టణంలో శుక్రవారం నాడు హెూలీ సంబరాలు అంబరాన్ని తాకాయి. తెల్లవారుజాము నుంచే పట్టణంలో పురవీధులలో యువత పెద్ద ఎత్తున బయటకు వచ్చి హెూలీ సంబరాలు చేసుకున్నారు. గురువారం రాత్రి తాముని దహన కార్యక్రమంలో ప్రతివాడులలో యువత పెద్దలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ రంగుల హేలిలో వివిధ సంఘాల నాయకులు పట్టణంలోని పెద్దలు కులమతాలకు తారతమ్యం లేకుండా అందరూ కలిసి ఆనందంగా జరుపుకున్నారు.రంగుల పండుగ హెూలీ, అందరి జీవితాలను రంగులతో నింపాలని ఈ హెూలీ నాడు కష్టాలన్నీ తొలగిపోవాలని జీవితం ఆనందమయం కావాలని ప్రతి ఒక్కరు కోరుకున్నారు.





## చేగుర్ గ్రామంలో రంగుల పండుగ హెూలీ మీ అందరీ జీవితాలను వియయాలతో నింపాలి: మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్





షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 14 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగుర్ గ్రామంలో ఘనంగా హెూలీ పండుగ వేడుకలో పాల్గొన్న మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,. ఈ హెూలీ నాడు మీ కష్టాలన్నీ తొలగించాలని. మీ జీవితం అనందమయం కావాలని అకాంక్షిస్తూ.. ప్రజలందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చేగుర్ గ్రామంలో గల్లి గల్లి తిరుగుతూ అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ హెూలీ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు నెంబర్ ఎం యాదగిరి గౌడ్, మరియు కాంగ్రెస్ నాయకులు ఎం కిరణ్ గౌడ్, ఎం ప్రణవ్ గౌడ్, వెంకట్ చారి, నరేష్, యం రాజేష్ గౌడ్, నితిన్ గౌడ్, కళ్యాణ్ గౌడ్, పవన్, మహిళలు ఖుషి, అద్విక, సహస్ర, మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వైభవంగా మన్యంకొండా శ్రీ అలివేలు మంగతాయారు కల్యాణ మహెూత్సవం

- ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన వేలాదిమంది భక్తులు
- శేషవాహనంలో శ్రీ వెంకటేశ్వర స్వామి అలివేలు మంగతయారు ఊరేగింపు





మార్చ్ ,14,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ మండల పరిధిలోని మన్యంకొండ శ్రీ అలివేలు మంగతాయారు తిరుకల్యాణ మహెూత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది.ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తుల మధ్య అమ్మవారి ఉత్సవం కన్నుల పండువగా జరిగింది.ఈ సందర్భంగా ముందుగా సర్వాంగ సుందరంగా ముస్తాబుచేసిన శేషవాహనంలో వేంకటేశ్వరస్వామి, అలివేలు మంగతాయారు దేవతామూర్తులను ఉంచి దేవస్థానంలోని గర్భగుడి నుంచి పురోహితుల వేదమంత్రాలు, సన్నాయి వాయిద్యాల మధ్య ఊరేగిస్తూ కల్యాణ కట్ట వద్దకు తీసుకొచ్చారు.భక్తుల హరిన్నామశ్చరణ మధ్య ఈ ఊరేగింపు నిర్వహించడం జరిగింది.అమ్మవారి కల్యాణ మహెూత్సవానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేయడం జరిగింది.



## రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన మాటనిలబెట్టుకోవాలి ఎంఎస్పి జిల్లా నాయకులు సింగోరం రాముడు



కొల్లాపూర్ మార్చి 14 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) : పెంట్లవెల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు, మూడోరోజు రిలే దీక్షలు నిరసన కార్యక్రమానికి శుక్రవారం ఎం ఎస్ పి ,ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగోరం రాముడు హాజరై సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేవరకు గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 లతో పాటు అన్ని రకాల ఫలితాలను నిలిపివేయాలని వాళ్ళ తెలియజేశారు. ఎస్సీ వర్గీకరణ మూడు గ్రూపులుగా కాకుండా నాలుగు గ్రూపు, ఏ బి సి డి లు చేయండి, త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు, లేదంటే రానున్న రోజుల్లో మాదిగల పవర్ ఏందో చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో, పెంట్లవెల్లి మండలం వైస్ ప్రెసిడెంట్ బత్తిని రాము, ప్రధాన కార్యదర్శి ఏ వెంకటేష్, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు శివ, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఒంటిపూట బడులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 14 నగర నిజం :ఎండల తీవ్రత నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో సర్కార్ బడులను ఒంటిపూట నడపాలని విద్యశాఖ నిర్ణయం తీసుకుంది.విద్యా సంవత్సరం ముగిసే వరకు ఒక్క పూట బడులు కొనసాగనున్నట్లు విద్యా శాఖ తెలిపింది. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు స్కూల్స్ పని చేయనున్నా యి. ఇక10వ తరగతి పరీక్ష కేంద్రాల్లో ఒంటి గంట నుంచి సాయంత్రం 5 వరకు క్లాసులు జరగనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. అయితే, తెలంగాణ రాష్ట్రంలో క్రమంగా ఎండ?లు మండిపోతున్నాయి. రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో ఈ పరిస్థితులను దృష్టి లో పెట్టుకుని విద్యాశాఖ ఒంటి పూట బడులు నిర్వహించడానికి అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. 2025 మార్చి 15వ తేదీ నుంచి ఈ ఒక్క పూట బడులు కొనసాగనున్నట్లు తెలిపారు. ఉదయం 12:30 మధ్యాహ్న భోజనం నిర్వ హించనున్నారు. ఇక, లాస్ట్ వర్కింగ్ డే ఏప్రిల్ 23వ తేదీ వరకూ ఒంటి పూట బడులు కొనసాగనున్నాయి.

## టీఎన్జీఓ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావుకు మాదిగ సంఘలా జేపీసీ ఆధ్వర్యంలో ఘన సన్మానం



ఖమ్మం : మార్చి 14, నగర నిజం బ్యూరో):టీఎన్జీవో ఖమ్మం జిల్లా అధ్యక్షులుగ నియమితులైనగుంటుపల్లి శ్రీనివాసరావు కు అభినందనలులి తెలియజేసిన మాదిగ సంఘాల నాయకులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులుమట్టే గురుమూర్తి మాదిగ మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులులంకా వెంకటేశ్వర్లు మాదిగ తెలంగాణ ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులుపాల్గొని గుంటుపల్లీ శ్రీనివాసరావు కు శాలువా కప్పి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసినా డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగస్తులకు అందుబాటులో ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ సేవ చేస్తూ వారిసమస్యలపై కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పడిశాల వెంకన్న మాదిగ టీఎంహెచ్డీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నెపాక గురుమూర్తి మాదిగ టీఎంహెచ్డీ ఖమ్మం నగర కన్వీనర్సగ్గుర్తి వంశీ మాదిగ టీఎంహెచ్డీ యువసేన నగర కన్వీనర్ నాయకులు నంద్రు వెంకన్న మాదిగ శ్రీకాంత్ మాదిగ తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పులిమామిడి ప్రజల ప్రాణాలకు “ముప్పుగా మారిన ఇటుకబట్టి”

- కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం అంటున్న గ్రామస్తులు
- చర్యలు తీసుకోవాలని పొల్యూషన్ బోర్డు నోటీసులు
- అయినా స్పందించని పులిమామిడి పంచాయతీ ప్రత్యేకాధికారులు







మహేశ్వరం డిసెంబర్ 31 (నగరనిజం) : దేవుడు వరమిచ్చినా పూజారి కనుకరించ లేదన్నట్టుగా ఉంది పులిమామిడి రైతుల గోస, రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల పరిధిలోని పులిమామిడి గ్రామానికి సమీపంలో చిమిని ఇటుక బట్టి కొన్ని సంవత్సరాలుగా పొలాన్ని లీజుకు తీసుకొని నడిపిస్తున్నారు, ఇటుక బట్టి యాజమాన్యం నగరంలో నుండి చౌకగా దొరికే ప్లాస్టిక్ వ్యర్థాలను ఆసుపత్రులనుండి తీసుకొచ్చి ఇటుక బట్టిలో వేసి కాల్చడం వల్ల దుర్వాసనతో కూడిన పొగ వెదజల్లుతుందని గ్రామ ప్రజలతోపాటు రైతులు ఆవేదన చెందుతున్నారు. చిమిని బట్టి నుండి వెదజల్లుతున్న పొగతో వ్యవసాయ పొలాల్లో కూరగాయలపై అలాగే పశువులు మేసే గడ్డి పైన పడడంతో పశువులు మృత్యువాత పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు, పశువులతో పాటు పౌల్ట్రీ ఫామ్ లో కోళ్లకు రోగాలు వస్తున్నాయని రైతులు వాపోతున్నారు, చిమిని బట్టిలో వేసి కాల్చుతున్న ప్లాస్టిక్ వ్యర్థాల పొగతొ పశు వులు సైతం మరణించాయని రైతులు ఆందోళన చెందుతున్నారు, ఇటుకబట్టి ప్రధాన రహదారికి దగ్గరగా ఉండటం వల్ల రహదారిపై వెళ్తున్న టూవీలర్ వాహనాదారులకు బట్టిలో నుండి వస్తున్న పొగ వల్ల కళ్ళలో దుమ్ము, ధూళి పడి ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనాదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, పొల్యూషన్ బోర్డు అధికారులు సైతం ఇటుక బట్టీని సందర్శించాలని మండల్ ఎమ్మార్వోకు అలాగే పులిమామిడి గ్రామపంచాయతీ సెక్రటరీ రాజు గౌడ్ కు సైతం నోటీసులిచ్చి ఇటుక బట్టిపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చిన పట్టించుకోవడంలేదని రైతులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. కలెక్టర్ కు సైతం ఫిర్యాదు చేసిన సమస్య పరిష్కారం కావడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. గ్రామానికి చెందిన ప్రత్యేక అధికారుల నిర్లక్ష్యంతోనే సమస్య తీవ్రమవుతుందని గ్రామస్తులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పులిమామిడి ప్రజలతో పాటు మూగజీవాల ప్రాణాలకు ముప్పుగా మారిన ఇటుక బట్టిని తొలగించి రైతులకు గ్రామస్తులకు మూగజీవాలకు శాశ్వతంగా సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలని ఉన్నతాధికారులను పులి మామిడి గ్రామ ప్రజలు కోరుతున్నారు.



ప్లాస్టిక్ వ్యర్ధాలను వినియోగించి ఇటుకలు తయారు చేస్తున్న పొగ వల్ల గ్రామంలోని ప్రజలు శ్వాస కోస సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. వేసవికాలం కావున ప్రజలు ఆరుబయట నిద్రిస్తుంటారు రాత్రిపూట పొగ విపరీతంగా వదులుతున్నారు.గ్రామపంచాయతీ అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదు, తూతూ మంత్రంగా కింది స్థాయి అధికారులతో నోటీసులు ఇచ్చామంటూ చేతులు దులుపుకుంటున్నారు, పొల్యూషన్ బోర్డ్ అధికారులు ఇటికబట్టి పై చర్యలు తీసుకోవాలని ఆదేశించిన గ్రామపంచాయతీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు ఇటుకబట్టిని తొలగించాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయింది మరి రైతుల కష్టాలు తీర్చేది ఎవరు.

**చింతకింది. రమేష్, పులిమామిడి రైతు**



ఇటుకబట్టిలో నుండి వస్తున్న పొగతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాం. పొగతో నిండిన గడ్డిని ఆవులు తినడం వల్ల మృత్యువాత పడుతున్నాయి.అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన నిమ్మకు నీరెతినట్లుగా వ్యవహరిస్తున్నారు తప్ప సమస్యను పరిష్కరించడం లేదు ఊర్లో ప్రజలు చిన్న తప్పు చేస్తే అధికారులు హడావిడి చేస్తారు. కానీ వ్యవసాయ రైతులకు గ్రామస్తులకు ఇబ్బంది కలుగుతున్న సమస్యను పరిష్కారం చేయలేకపోతున్నారు.అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించకపోతే గ్రామపంచాయతీ ముందు ధర్నా నిర్వహిస్తాం.

**బట్టు . అంజనేయులు, పులిమామిడి రైతు**

# రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా హెూలీ సంబరాలు

హైదరాబాద్ / నగరనిజం : రాష్ట్రవ్యాప్తంగా హెూలీ వేడుకలు ఉత్సాహంగా, ఆనందంగా జరిగాయి. ప్రజలు రంగులు చల్లుకుంటూ, పరస్పరం అభినందనలు తెలియజేస్తూ సంబరాల్లో మునిగిపోయారు. ప్రధాన నగరాల్లో యువత మరియు కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున వీధుల్లోకి వచ్చి రంగుల పండుగను ఘనంగా జరుపుకున్నారు.పోలీసు శాఖ ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని హెూలీ వేడుకలు శాంతియుతంగా జరిగేలా ఏర్పాట్లు చేసింది. ముఖ్యంగా హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి నగరాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు.అనేక ప్రాంతాల్లో మ్యూజిక్ ఈవెంట్స్, డీజే పార్టీలతో హెూలీ సందడి మరింత పెరిగింది. ప్రజలు సంప్రదాయ పాటలు పాడుకుంటూ, డాన్స్ చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు.పండుగ సందర్భంగా ప్రముఖ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా మథురా, వృందావన శైలిలో కొంతమంది భక్తులు సంప్రదాయ పద్ధతిలో హెూలీ వేడుకలను జరుపుకున్నారు.అన్ని వర్గాల ప్రజలు పాల్గొని స్నేహభావంతో రంగుల పండుగను ఘనంగా జరుపుకోవడం విశేషం.



**హెూలీ వేడుకలలో పాల్గొన్న గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి**





**హెూలీ సంబరాల్లో తారామతి పేటకు చెందిన చిన్నారులు హాని శ్రీ మేధా శ్రీ**

# జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ వేటు ఎత్తివేయాలి

- బీఆర్ఎస్ ముదిగొండ మండల కమిటీ డిమాండ్
- ఖమ్మం జిల్లా ముత్తారం గ్రామంలో అంబేద్కర్ గారి విగ్రహం ఎదుట నిరసన తెలియజేసిన పార్టీ శ్రేణులు



ఖమ్మం : మార్చి 14,( నగర నిజం బ్యూరో ):ముదిగొండ ముత్తారం అసెంబ్లీలో సూర్యాపేట శాసనసభ్యులు మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీలో వేసిన సస్పెన్షన్ వేటును వెంటనే ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉదయం ముత్తారం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు శాసనసభలో ప్రశ్నించే గొంతుకు నొక్కడం అ ప్రజాస్వామ్యకమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి నాయకులు బంకా మల్లయ్య తీవ్రంగా విమర్శించారు ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు వెంటనే అమలు చేయాలని బడ్జెట్లో వివిధ పథకాలకు నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు స్పీకర్ ని కాంగ్రెస్ ప్రభుత్వం అవమానపరుచుకుంటుందని సభ సాంప్రదాయాలు హక్కులు గురించి వివరిస్తున్న సందర్భంలో కాంగ్రెస్ మంత్రులు జోక్యం చేసుకొని రాద్ధాంతం చేయడం సరైనది కాదన్నారు ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వల్లభనేని ప్రభాకర్ రావు మూల శ్రీనివాసరావు నారపంగు కిరణ్ మర్రి ఎల్లారావు తాళ్ల రమేష్ అమర్ గాని రామారావు ఎన్ బాబు నార్పొంగు వెంకటి నాదెండ్ల లక్ష్మయ్య బంకా నాగేశ్వరరావు కుక్కల నాగరాజు ఎల్ గోపి ఎల్ ప్రసాదు నారు పొంగు నానయ్య అడప యోహాన్ నారపంగ పుల్లయ్య నార పొంగు ఏసోబు ఎల్ ఉపేందర్ ఇరుకు ప్రశాంత్ నారా పొంగు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జన్మదిన వేడుకలు



ఖమ్మం : మార్చి 14 , ( నగర నిజం ప్రతినిధి ):ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తోళ్ల సురేష్ జన్మదిన వేడుకలు పొట్టి శ్రీరాములు సెంటర్ లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు తదానంతరం ప్రభుత్వ ఆసుపత్రి లో పేషంట్ ల కు గ్లూకోస్ వాటర్ ను పంపిణి చేసారు. ఈ కార్యక్రమం లో సామజిక కార్యకర్త కనకపూడి రవి, చామలేటి శ్రీనివాస్, పసుమర్తి శ్రీనివాస్, రాయబారపు గురవయ్య, తోళ్ల నాగేశ్వరావు, పవన్ కళ్యాణ్ ఎ స్ కే ఖాసీం పాల్గొన్నారు.

# 15 నెలల పాలనలో రూ.52,000,00,00,000 అప్పు..

- ఇది అప్పు కాదు.. తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు పెట్టిన నిప్పు..
- రాష్ట్ర భవితను ప్రమాదంలోకి నెట్టిన ఘోరమైన తప్పు?
- బిజెపి మెడిచాల జిల్లా అధికార ప్రతినిధి గాలి సంపత్ యాదవ్



మేడ్చల్ మార్చి 14 (నగరనిజం న్యూస్ ): 15 నెలల రేవంత్ రెడ్డి పాలనలో రూ.52,000,00,00,000 అప్పులు చేశారని, ఇది అప్పు కాదు.. తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు పెట్టిన నిప్పు అని బిజెపి మెడిచాల జిల్లా అధికార ప్రతినిధి గాలి సంపత్ యాదవ్ విమార్చించారు. రాష్ట్ర భవితను ప్రమాదంలోకి నెట్టిన ఘోరమైన తప్పని,లెక్కలేనన్ని తప్పులు చేయడంలోనే కాదు.. లెక్కకు మించి అప్పులు చేయడంలోనూ చరిత్రలోనే చెత్త రికార్డును సొంతం చేసుకున్న ఏకైక సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. ఇది రాష్ట్ర ప్రజలపై నెలకు రూ.10 వేల కోట్ల భారం మోపడంపేకమేడలా కుప్పకూలిన ఆర్థిక వ్యవస్థకు సజీవ సాక్ష్యమన్నారు.రోజుకు రూ. 333 కోట్లు అప్పులు తేవడమేనా మీ ఇందిరమ్మ రాజ్యం అని సంపత్ యాదవ్ ప్రశ్నించారు. అప్పులు ఆకాశంలోకి, ఆదాయాలు పాతాళంలోకి పాతరేయడమేనా? ఈ దద్దమ్మ కాంగ్రెస్ సర్కారు చెప్పే దిక్కుమాలిన ప్రజాపాలన అని దుయ్యబట్టారు.ఒక్క ఇటుక పేర్చకుండా, ఒక్క ప్రాజెక్టు కట్టకుండా,ఒక్క గ్యారెంటీ కూడా సరిగా అమలుచేయకుండా,ఒక్క డిక్లరేషన్ కు ఏడాది దాటినా దిక్కులేకుండా,రుణమాఫీ చేయకుండా, రైతు భరోసా ఇవ్వకుండా, లక్షన్నర కోట్లతో ఏం చేసినట్టు అని ప్రశ్నించారు. అట్టి డబ్బు ఎటు వెళ్లినట్టు?ఢిల్లీ పెద్దల ఖజానా నింపారా? గల్లీ కాంగ్రెస్ జేబులు నింపుకున్నారా?నాలుగు కోట్ల ప్రజల ముందు నిజాలు యటపెట్టాలని గాలి సంపత్ యాదవ్ డిమాండ్ చేశారు.

# ఉగాది పార్వదినాన్ని పురస్కరించుకొని "పర్యావరణ పాత్రికేయ మిత్ర" అవార్డులు

- ఉగాది పార్వదినాన్ని పురస్కరించుకొని పోటీ.
- పర్యావరణ - ప్రకృతి కి సంబంధిచిన అంశంపై కథనం ఉండాలి
- కథనం ఏ తెలుగు పత్రికలో అచ్చయినా పర్వాలేదు
- ఆన్లైన్ పత్రికల పాత్రికేయులు కూడా పాల్గొనొచ్చు.



హైదరాబాద్ మార్చి 14 (నగరనిజం న్యూ స్): పర్యావరణ భావజాలం వార్తలు, కథనాలు రాసిన పాత్రికేయులను ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ "పాత్రికేయమిత్ర " ఆవార్డులతో సత్కరించనున్నట్లు ఈపీడీసీ కౌన్సిల్ పేర్కొంది. పర్యావరణ పరిరక్షణ భారతీయ సంస్కృతిలో భాగం. దానికి నిలువెత్తు మనం గొప్పగా జరుపుకొనే ఉగాది. అలాంటి ఉగాది పండుగను పురస్కరించుకొని ఈ పోటీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీ హెచ్ రంగయ్య, శుక్రవారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. పోటీలో పాల్గొనే పాత్రికేయులు పర్యావరణానికి సంబంధించి రాసిన కథనానికే పోటీ అర్హత ఉంటుంది. ఈ సంవత్సర కాలంలో రాసిన కథనాన్ని ఈనెల 25 లోపు పంపాలి చిన్నా, పెద్దా పత్రిక బేధం లేదు. బై లైన్ కానీ, సంబంధిత సంస్థ ఐడీ కార్డు ఆధారంగా ఎంట్రీ పరిశీలన ఉంటుంది. విజేతలకు పర్యావరణ "పాత్రికేయ మిత్ర" అవార్డుతో పాటు సత్కారం ఉంటుంది. పత్రికలకు పర్యావరణ భావజాలం లోపిస్తోంది అన్న విమర్శలకు ధీటుగా తమ పాత్రికేయులతో అద్భుత కథనాలు రాయించి ఆ విమర్శ అపోహ మాత్రమే అని నిరూపించేలా పత్రికల యాజమాన్యాలు చొరవ తీసుకోవాలని కౌన్సిల్ అధ్యక్షులు రంగయ్య విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగాని దృష్టి పెట్టుకొని 15% నిధులు కేటాయించాలి

- ఎబివిపి ఆధ్వర్యంలో హైదరాబాద్ కలెక్టర్కు వినతి పత్రం



హైదరాబాద్ మార్చి 6 (నగర నిజం న్యూస్ ): అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగాని దృష్టి పెట్టుకొని 15% నిధులు కేటాయించాలని ఎబివిపి ఆధ్వర్యంలో హైదరాబాద్ కలెక్టర్కు వినతి పత్రం సమర్పించారు. అనతరం ఎబివిపి స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ విద్యానగర్ జిల్లా కన్వీనర్ హరి ప్రసాద్ మాట్లాడుతూ విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తామని,అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధి కి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవితితల్లి ప్రేమ చూపిస్తున్నది. గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7% నిధులే కేటాయించి, వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదు. చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాల్లో సైతం వాటి బడ్జెట్లో 12-13% నిధులు కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు.తెలంగాణ రాష్ట్రం లో 90% మంది విద్యార్థులు BC,SC,ST బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులే,వారందరూ కూడా ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ మీద ఆధారపడి విద్యను అభ్యశిస్తున్నారు.కానీ ఈ ప్రభుత్వం సుమారు 8000 కోట్ల రూపాయల ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ పెండింగ్ లో పెట్టి పేద వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నది. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల దగ్గర నుండే యాజమాన్యాలు ఫీజులు వసూలు చేస్తున్నాయి.ఆ ఫీజులు కట్టలేక చాలా మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారు.విద్యను పూర్తి చేసిన విద్యార్థులు సైతం సర్టిఫికెట్లు కూడా పొందలేక పోతున్నారన్నారు.రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా కొన్ని నెలల క్రితం ఫీ రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలేదని ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛంద బందుకు పిలపునిచ్చాయి, ఇప్పుడు బకాయిలను విడుదల చేయకపోతే సెమిస్టర్ పరీక్షలను బహిష్కరిస్తామని అంటున్నాయి.అనేక ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, ఇది చాలా దారుణం.విశ్వవిద్యాలయాలకు వాటి బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ పెంచకుండా ప్రైవేటు యూనివర్సిటీల వలె విద్యార్థుల దగ్గర నుండి ఫీజులు వసూలు చేసి జీతాలు ఇచ్చే పరిస్థితి ఈ రాష్ట్రంలో దాపురించిందని విమర్శించారు. అన్ని యూనివర్సిటీల్లో స్వీయ ఆర్థిక స్వావలంబన పేరుతో ఇబ్బడి ముబ్బడిగా ఫీజులు పెంచి విద్యార్థుల రక్తం తాగుతున్నారు.( ఉదా,, కాకతీయ యూనివర్సిటీ బడ్జెట్ 380 కోట్లు అయితే ప్రభుత్వ బ్లాక్ గ్రాంట్ 120 కోట్లు).గురుకులాల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలో 83 మంది పేద పిల్లలు మరణించారని అయినా ఈ ప్రభుత్వం మొద్దునిద్ర వీడట్లేదు వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవడం లేదు, ముక్కు పచ్చలారని పిల్లల మరణాలకు ప్రభుత్వానిదే బాధ్యత. ఆర్భాటంగా ఏర్పాటు చేసిన కామన్ మెనూ కార్యక్రమం అటకెక్కింది, రోజుకో చోట ఫుడ్ పాయిజన్ నిత్య కృత్యంగా జరుగుతున్నదని పేర్కొన్నారు..చాలా వరకు గురుకులాలు, డిగ్రీ కళాశాలలు,ITI కళాశాలలు పక్కా భవనాలు లేక అందులో చదివే పిల్లలు నరకయాతన అనుభవిస్తున్నారు.రాష్ట్ర పరిధిలోని 11 విశ్వవిద్యాలయాల్లో ఇది వరకే మంజూరు అయినా టీచింగ్ పోస్టులు 2878 అయితే ప్రస్తుతం కేవలం 753 మంది మాత్రమే టీచింగ్ ఫ్యాకల్టీ పనిచేస్తున్నది అంటే 70% ఖాళీలతో కాలం వెళ్లదీస్తున్నాయి, పార్ట్ టైం, కాంట్రాక్టుఫ్యాకల్టీయే దిక్కైంది, కొన్నిచోట్ల పాఠాలుచెప్పకుండానే పరీక్షలు పెట్టే పరిస్థితి దాపురించిందంటే పరిస్థితి ఎంతదారుణంగా వుందోఅర్థంచేసుకోవాలన్నారు. 3 స్పెషలైజ్డ్ యూనివర్సిటీల్లో 50% ఖాళీలతో నెట్టుకొస్తున్నారని, యూనివర్సిటీలకు VC లను నియమించి చేతులు దులుపుకున్న ప్రభుత్వం యూనివర్సిటీ లకు సంబంధించి కీలక నిర్ణయాలను తీసుకునే పాలకమండళ్ళను మాత్రం నియమించకుండా చోద్యంచూస్తున్నదని అన్నారు. రాష్ట్రం లోని 149 డిగ్రీ కళాశాలల్లో 4059 టీచింగ్ పోస్టులు మంజూరు అయితే 2598 టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.ITI, వృత్తి విద్యా కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలు,జూనియర్ కళాశాలల్లో ఇప్పటికి గెస్ట్ లెక్చరర్లతోనే బోధన నడుస్తున్నదన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారసమయం లో అనేక హామీలు,గ్యారెంటీ లు ఇచ్చి అధికారంలోకి వచ్చి హామీలు నెరవేర్చకుండా విద్యార్థులను,నిరుద్యోగులను నట్టేటముంచింది. అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఒక సంవత్సర కాలంలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని సంవత్సర కాలం దాటినా 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను ధోకా చేస్తున్నది. గత ప్రభుత్వ కాలంలో ఇచ్చిన నోటిఫికేషన్ తమ ఖాతాలో వేసుకుంటున్నది తప్పితే కొత్త నోటిఫికేషన్ల విడుదలకు చర్యలు తీసుకోవట్లేదు.యువ వికాసం పేరుతో 5 లక్షల రూపాయల కార్డు లను యువతకు జారీ చేస్తామని,విద్యార్థులకు ల్యాప్ టాప్ లు,ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని అరచేతిలో వైకుంఠం చూపించి ఓట్లు దండుకుని ఇప్పుడు వెర్రి వేషాలు వేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నదని దుయ్యబట్టారు . ప్రొఫెషనల్ కోర్సులను అందిస్తున్న ప్రైవేటు, అటానమస్ కళాశాలల్లో ఫీజులు పెంపునకు ప్రతిపాదించిన TAFRC తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. ఈ నిర్ణయం వల్ల యాజమాన్యాలు విచ్చల విడిగా ఫీజులు వసూలు చేస్తూ, ఉన్నత విద్యను పేద వర్గాల విద్యార్థులకు దూరం చేస్తున్నాయి, మెరిట్ విద్యార్థులు అధిక ఫీజుల కారణంగా ఆయా కళాశాలల్లో సీటు పొందలేకపోతున్నారన్నారు. వెంటనే ఈ బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించడంతో పాటుగా, పెండింగ్ లో ఉన్న ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ ను విడుదల చేయాలని,విద్యారంగంలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని,TAFRC తన ఫీజుల పెంపు ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని,యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్ ను వాటి బడ్జెట్ మేరకు పెంచాలని ప్రభుత్వానికి విన్నవిస్తున్నాం. లేకపోతే విద్యార్థి ,నిరుద్యోగ సమాజం ఈ ప్రభుత్వాన్ని ఉపేక్షించబోధు అని అన్నారు. ఈ కార్యక్రమం లో సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ బాలకృష్ణ,కోటి జిల్లా కన్వీనర్ పబ్బతి ఉదయ్,గోల్కొండ జిల్లా కన్వీనర్ విక్రమ్ ఆదిత్య పాల్గొన్నారు.

# అనురాగ్ యూనివర్శిటీ బ్రాండ్ అంబాసిడర్గా విజయ్ దేవరకొండ



హైదరాబాద్, మార్చి 14, (నగరనిజం న్యూస్ ): అనురాగ్ విశ్వవిద్యాలయం, తెలంగాణా యొక్క మొట్టమొదటి ప్రైవేట్ విశ్వవిద్యాలయం తన వార్షిక దినోత్సవం 'సినర్జీ 2k25'ని గురువారం రాత్రి నగరంలోని వెంకటాపూర్లోని తన క్యాంపస్లో జరుపుకుంది.ఈ వేడుకకు సినీ నటుడు, యూత్ ఐకాన్ విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజయ్ దేవరకొండతో వైబ్రాన్స్ అనుభూతి చెందేందుకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.మీ విశ్వవిద్యాలయం, దాని పనితీరు మరియు విజయాలు నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి కాబట్టి నేను మీకు ప్రాతినిధ్యం వహించాలని నిర్ణయించుకున్నాను అని విజయ్ దేవరకొండ పది వేల మందికి పైగా గుమిగూడిన విద్యార్థులు హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.నేను బయటి ప్రపంచానికి మీ బ్రాండ్ అంబాసిడర్గా ప్రాతినిధ్యం వహిస్తాను. అనురాగ్ యూనివర్శిటీ తెలంగాణకు గర్వకారణమని, ఇది రాష్ట్రంలోని మొట్టమొదటి ప్రైవేట్ విశ్వవిద్యాలయమని నటుడు ప్రకటించారు.మీ కలలను తెలుసుకోవడానికి, మీ ఆకాంక్షలను, మీ కథలను వినడానికి నేను ప్రతి సంవత్సరం ఇక్కడికి వస్తాను మరియు నేను మీ ప్రశ్నలను తీసుకుంటాను మరియు నేను చేయగలిగిన విధంగా వాటికి సమాధానం ఇస్తాను. అర్జున్ రెడ్డిలో నటించినప్పుడు నేనెవరో ఎవరికీ తెలియదు. నాకు లభించిన ప్రేమ మరియు మద్దతు మీలాంటి విద్యార్థుల నుండి మాత్రమే. వారు నన్ను ఉత్సాహపరిచారు, నాకు మద్దతు ఇచ్చారు, ప్రోత్సహించారు. నాకు ఉన్న విద్యార్థుల అనుబంధాన్ని నేను మర్చిపోలేను. ఇప్పుడు మిమ్మల్ని ప్రోత్సహించడం, కొత్త శిఖరాలను అధిరోహించేలా ప్రేరేపించడం నా బాధ్యత అని ఆయన ప్రకటించారు.మీకు ఎలాంటి కష్టాలు వచ్చినా మీరు వాటిని అధిగమించి ముందుకు వెళ్లాలని మీరందరూ నాకు వాగ్దానం చేయాలని నేను కోరుకుంటున్నాను, మీరు కష్టపడి కష్టపడతారు, మీ కలలను సాధిస్తారు, మీ తల్లిదండ్రులు మరియు అనురాగ్ విశ్వవిద్యాలయం మీ గురించి గర్వపడేలా మీరు చేయాలి. నేను యాక్టింగ్ని సీరియస్గా తీసుకున్నాను మరియు కెరీర్గా దృష్టి పెట్టాను మరియు మీ ప్రేమతో నటుడిగా మారగలిగాను. నేను చేయగలిగితే, మీరు కూడా చేయగలరు. నిర్భయమైన కలలు కనేవారిగా ఉండండి. మీరు మీ 100% ఇవ్వండి, ప్రపంచంలోని అత్యుత్తమమైనవి మీ వద్దకు వస్తాయి, అని ఆయన ప్రేక్షకులను ప్రేరేపించాడు, వారు గాలిలో ప్రతిధ్వనించే ఈలలు మరియు చీర్స్తో ప్రతిస్పందించారు.అనురాగ్ గ్రూప్ చైర్మన్ పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విజయ్ దేవరకొండ తెలంగాణ ముద్దుబిడ్డ అని, యూత్ ఐకాన్ అని, కష్టానికి ప్రతీక అని అన్నారు. మీరందరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలి. నటుడి ప్రయత్నాలన్నింటికి విద్యార్థులు సహకరిస్తారని ఆయన హామీ ఇచ్చారు. అనుభవజ్ఞుడైన విద్యావేత్త, శ్రీ రెడ్డి అనురాగ్ విశ్వవిద్యాలయాన్ని భారతీయ విద్యారంగంలో లెక్కించదగిన పేరుగా మార్చడంలో వాటాదారులందరి సహాయాన్ని కోరారు . యూనివర్శిటీ వైస్ ప్రెసిడెంట్ శ్రీ అనురాగ్ మాట్లాడుతూ, నటుడు యువకుడి హృదయ స్పందన, విజయవంతమైన హీరో, నిర్మాత, ఫ్యాషన్ బ్రాండ్ యజమాని, క్రీడా ఔత్సాహికుడు, వాలీబాల్ జట్టు సహ యజమాని మరియు వివిధ మానవతా కారణాలకు మద్దతు ఇస్తున్నాడు. ఆయన కొత్త ఆలోచనలు మరియు సంచలనాత్మక ఆవిష్కరణలను అన్వేషించడం పట్ల మక్కువ కలిగి ఉన్నాడు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఆటంకం కలుగకుండా చర్యలు తీసుకోండి

● ట్రాఫిక్ డి.సీ.పికి బిఆర్ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారం ధూళిపాళఆద్వర్యంలో వినతి పత్రం



హైదరాబాద్ మార్చి 14 (నగరనిజం న్యూ స్) : భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారం ధూళిపాళ ఆధ్వర్యంలో ట్రాఫిక్ డి.సీ.పి – టీ.సాయి మనోహర్ ని కలిసి మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు ఉదయం 9.30 గంటలకు పదవ తరగతి పరీక్షలు జరుగు సందర్భముగా వాహనాల రాక పోకలతో విద్యార్థులకు ఇబ్బందిగా ఉంటుందని కావున మణికొండ మర్రిచెట్టు, చింతచెట్టు, పాత ఆంధ్రా బ్యాంకు, లాలమ్మ గార్డెన్, పంచవటి కాలనీ కుడల్లలో వాహనాల రద్దీ మరీ ఎక్కువగా ఉంటుంది కావున అట్టి రద్దీని నియంత్రించడానికి వ్యవస్థ సమకూర్చి విద్యార్థులకు, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగినది అందుకు సదరు డి.సి.పి సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత సహకారాన్ని అందింస్తానని తెలియ పరచినారని అతన్ని కలసిన కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేంద్ర, ముత్తంగి లక్ష్మయ్య, యాలాల కిరణ్, భాను చందర్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, యాలాల బెన్నీ, సయ్యద్ రఫీక్‌లు తెలియ చేసారు.

# ధన్వాడలో ఇంటింటా హోలీ సందడి... సందడి





నారాయణపేట,మార్చి 14, (నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో యువత పెద్దలు హోలీ పండుగతో రంగుల్లో మునిగి తేలిన యువతి యువకులు వయసుతో సంబంధం లేకుండా ఉత్సాహంగా గంతులేశారు. ఒకరిపై ఒక రంగులు చల్లుకుంటూ ఆనందం లో మునిగితేలారు. కొంతమంది యువకులు డాన్స్ తో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా గువ్వలపల్లి కొండన్న మాట్లాడుతూ హోలీ మన భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు లోతుగా పాతుకపోయిన శక్తివంతమైన పండగని చెడుపై మంచి విజయం సాధించిన రోజు అని ప్రజలు ప్రజలు ఉత్సాహంగా ఆనందంగా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాకం వీరేష్. గొల్ల మధుసూదన్. రామకృష్ణ. జట్రం రవి.కెంచే శ్రీనివాసులు. హర్షద్.శివకుమార్.పవన్.నాగేష్. బాబు తదితరులు పాల్గొన్నారు.

# మీర్‌ఖాన్ పేట గ్రామంలో హోలీ సంబరాల్లో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుడు కాకి నరసింహ ముదిరాజ్

● ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపిన కాకి నరసింహ ముదిరాజ్



(నగర నిజం): కందుకూరు మండలం మీర్కాన్ పేట గ్రామంలో అంగరంగ వైభవంగా హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి తెలంగాణ ఉద్యమకారుడు కాకి నరసింహ ముదిరాజ్ మహేశ్వరం నియోజకవర్గం కో కన్వీనర్ ఆధ్వర్యంలో మీరా?న్ పేట గ్రామంలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కుల మతాలకు బేధం లేకుండా ఘనంగా జరుపుకుంటారని ఈ హోలీ సమయంలో పెద్దలు చిన్నారులు అన్ని వయసుల వారు రంగులతో తడిచి ముద్దవుతారని రంగులు పువ్వులు ఒకరిపై ఒకరు చల్లుకోవడం వల్ల స్నేహ బంధాలు ప్రేమ సౌభాగ్యాలు పెరుగుతాయని బావా బామ్మర్దుల ప్రేమ అభిప్రాయం పెరుగుతుందని హోలీరంగులతో వదినే మరదలు రంగులు చల్లుకోవడం వలన మరింత ప్రేమ పెరుగుతుందని మామ అల్లుళ్లు రంగులు చల్లుకోవడం వల్ల మరింత ప్రేమ పెరుగుతుందని గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో రంగులమయంతో సంతోషంగా ఉండాలని ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాకి నరసింహ ముదిరాజ్ తెలంగాణ ఉద్యమకారుడు. ఆలూరి విటల్. కాకి సత్తయ్య. ఆలూరి జంగయ్య. ఢిల్లీ కృష్ణ. కాకి సంతోష్ కుమార్. పంతం యాదయ్య. బొమ్మ జంగయ్య. ఆలూరు శంకరయ్య. శ్రీశైలం. సాగర్. కాకి శ్రీనివాస్. గ్రామ ప్రజలు భారీ ఎత్తున హోలీ సంబరాల్లో పాల్గొన్నారు.

# శ్రీశైలం లో బీజేపీ నేత కొండా పరమేష్ గౌడ్ ప్రత్యేక పూజలు

● స్థానిక నేతలతో కలిసి శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్న పరమేష్ గౌడ్



రాజేంద్రనగర్, మార్చి 14(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్ పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీశైలం మల్లికార్జునుడిని దర్శించుకున్నారు. హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక నేతలతో కలిసి శ్రీశైలం క్షేత్రాన్ని దర్శించుకున్న కొండా పరమేష్ గౌడ్... స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లికార్జున స్వామి దర్శనం అనంతరం శ్రీ భ్రమరాంబ ఆలయంలో అమ్మవారి దర్శనం చేసుకున్నారు. హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడం ఆనందంగా ఉందని కొండా పరమేష్ గౌడ్ పేర్కొన్నారు. కోరిన కోరికలు తీర్చే శ్రీశైలం మల్లికార్జున స్వామిని తాము ఇలవేల్పు గా భావించి కొలుస్తామని ఆయన చెప్పారు. పరమేష్ గౌడ్ తో పాటు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి నేతలు రేనట్ల అశోక్ గౌడ్, అమరేందర్ గౌడ్, కొమ్ముగంటి అశోక్ గౌడ్ సైతం శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు.

# గ్రామాల్లో హోలీ పండుగ సంబరాలు



మొయినాబాద్, 14, (నగరనిజం):హోలీ పండుగ నేపథ్యంలో పల్లెలన్నీ వెన్నెల రాత్రుల్లో సాగే చిన్నారుల జాజిరి ఆటా పాటలతో, కోలాటాల చప్పుల్లతో ఉత్తేజం వెల్లివిరుస్తుందని అమ్డాపూర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు తెలిపారు. పిల్లా పెద్దా తేడా లేకుండా సింగిడి రంగుల నడుమ ఖేలీ కేరింతలతో సాగే హోలీ, మానవ జీవితమే ఒక వేడుక అనే భావనను, ప్రకృతితో మమేకమై జీవించాలనే తత్వాన్ని మనకు అందిస్తుందని అన్నారు.హోలీ సంబురాల్లో యువత కె.రాజు, కె.నవీన్ కుమార్, మద్యపాగ ప్రభాకర్(కృష్ణా ఫోటో స్టుడియో),ఎం. మహేందర్, కె.మహేందర్, కె.పవన్, ఎం.మనోజ్ కుమార్, ఎం.శ్రీనివాస్, ఎం.సురేష్, మద్యపాగ ఉదయ్ కిరణ్, కొల్లా సందీప్, ఎం.సాయి కుమార్,ఎం.ఔధాకర్, మద్యపాగ. నవీన్. ఎం.ప్రభాకర్, బాబులు, మద్యపాగ కిషోర్ హోలీ సంబురాల్లో పాల్గొన్నారు.

# నీటి విడుదలలో అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండించిన దేవరకద్ర మండల కాంగ్రెస్ నాయకులు

● అసత్య ప్రచారం చేసిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికి దమ్ముంటే మన్యంకొండా దేవస్థానంలో ప్రమాణం చేయాలి

● షెడ్యూల్డ్ ప్రకారమే కోయిల్ సాగర్ నీటి విడుదల,బిఆర్ఎస్ నాయకులు రైతులను రెచ్చగొట్టి మాట్లాడిస్తున్నారు




మార్చి, 14,(నగరనిజం ప్రతినిధి): మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించిన దేవరకద్ర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత డిసెంబర్ లో కోయిల్ సాగర్ ఆయకట్టు రైతులతో కలెక్టర్ అధ్యక్షతన,ఎమ్మెల్యే సమక్షంలో నిర్వహించిన సమావేశంలో యాసంగి పంటకు లెఫ్ట్ కెనాల్ ద్వారా పాత ఆయ కట్టు (21,22) డిస్ట్రిబ్యూట్ కెనాల్ ద్వారా గురకొండ,బలుసుపల్లి, దేవరకద్ర వరకు నీళ్లు ఇస్తామని కలెక్టర్ గారు అట్టి సమావేశంలో నిర్ణయించారని,ఆ షెడ్యూల్ ను రైతులకు సోషల్ మీడియా ద్వారా,మీడియా ద్వారా రైతులకు కలెక్టర్ గారు అధికారికంగా ప్రకటించడం జరిగిందని అన్నారు.ఇట్టి విషయం తెలిసి కూడా బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీపై బురద చల్లాలన్న నెపంతో,రైతులను రెచ్చగొట్టి, మభ్యపెట్టి మాట్లాడించడమే కాక .. సాగునీటి విడుదల విషయంలో మాజీ ఎమ్మెల్యే అసత్య ప్రచారాలు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో కొత్త ఆయకట్టు (డోకూర్, మినిగొనిపల్లి) కు రెండో పంటకు నీళ్లు ఇవ్వలేదని. షెడ్యూల్లో ఎప్పుడు కొత్త ఆయకట్టుకు నీళ్లు ఇచ్చిన దాఖలాలు లేవని,బిఆర్ఎస్ నాయకులు రైతులను రెచ్చగొట్టి మాట్లాడించడం సరైంది కాదన్నారు.మీ పదేళ్ల పాలనలో దమ్ముంటే ఒక్కసారైనా రెండో పంటకు నీళ్లు ఇచ్చిన దాఖలాలు ఉంటే షెడ్యూల్ చూపించాలని సవాల్ విసిరారు.మాజీ ఎమ్మెల్యే ను ప్రజలు చిత్తుగా ఓడించి ఇంట్లో కూర్చోబెట్టిన తన రాజకీయ మనగడ కోసం రైతులను రెచ్చగొట్టి మాట్లాడించడం సరైనది కాదంటూ ఆల తీరుపై మండిపడ్డారు. దమ్ముంటే మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర్ రెడ్డి మన్యం కొండ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చి తన హయాంలో రెండవ పంటకు నీళ్లు ఇచ్చినట్టు ప్రమాణం చేయాలని సవాలు విసిరారు, లేనిపక్షంలో రైతులకు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.నిరంతరం రైతుల సంక్షేమం కోసం పనిచేస్తూ, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు,జిల్లా మంత్రి గారితో కలిసి కర్ణాటక ముఖ్యమంత్రి తో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సమావేశమై గతంలో ఎన్నడు లేని విధంగా జూరాలకు 4టీఎంసీల నీటిని తీసుకురావడమే కాక జూరాల ప్రాజెక్టు నుండి మోటార్ల ద్వారా ఫర్దీపూర్ రిజర్వాయర్ వరకు నీటిని తీసుకొచ్చి రైతుల కష్టాలను తీర్చిన ఘనత ఎమ్మెల్యే జిఎంఆర్ గారిదని తెలియజేశారు.గతంలో ఏబీడి సమావేశంలో నిర్ణయించిన షెడ్యూల్ మేరకు పాత ఆయకట్టుకు నీరందించామని తెలిపారు,కోయిల్ సాగర్ ఆయకట్టే కాకుండా నియోజకవర్గంలో రైతుల ఇబ్బందులు ఎక్కడున్నా,ఒక రైతు బిడ్డగా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి స్పందిస్తూరైతులకు ఎలాంటి కష్టం రాకుండా రైతు బాంధవుడుగా పనిచేస్తుంటే,బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక బురద చల్లితే,చూస్తూ ఊరుకునేది లేదని బిఆర్ఎస్ నాయకులను తీవ్రంగా హెచ్చరించారు.ఏబీడి పరిధిలో లేని రైతులకు నష్టం కలిగితే అధికారుల ద్వారా వివరాలను సేకరించి, ప్రభుత్వపరంగా రైతులకు నష్టపరిహారం వర్తింప చేస్తామని అన్నారు.గత పదేళ్లు అధికారంలో ఉండి రైతులను మభ్యపెట్టింది చాలక ప్రతిపక్షంలో కూడా బిఆర్ఎస్ నాయకులు రైతులను మభ్యపెట్టి,రైతులను నష్టపరచాలన్న ఆలోచనలను మానుకోకపోతే రైతులే వారికి సరైన బుద్ధి చెప్తారని బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

● శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణరావు

● శంషాబాద్ లో మద్యం సేవిస్తూ పట్టుబడ్డ 14 మందిపై కేసులు నమోదు

● ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణరావు, సీఐ రాజు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టిన పోలీసులు





రాజేంద్రనగర్, మార్చి14(నగరనిజం ప్రతినిధి):మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణరావు హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ విలువైన ప్రాణాలు కోల్పోవద్దని ఆయన హితవు పలికారు. సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి, జాయింట్ సీపీ తోపాటు మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపి నాగభూషణరావు,సీఐ రాజు ఆధ్వర్యంలో శంషాబాద్ లో డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 14 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. మద్యం సేవిస్తూ వాహనాలు నడిపిన కారణంగా వారి వాహనాలను సైతం పోలీసులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణరావు... మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రధానంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ఇటీవలి కాలంలో చాలామంది మద్యం సేవించి వాహనాల నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తమపై కుటుంబం మొత్తం ఆధారపడి ఉందన్న విషయాన్ని మర్చిపోరాదని ట్రాఫిక్ ఏసీపి నాగభూషణరావు గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో మద్యం సేవించి వాహనాలు నడిపుతూ పట్టుబడితే జైలుకు వెళ్లక తప్పదని ఆయన హెచ్చరించారు.

# పలు కాలని వాసులతో తన నివాసం వద్ద హోలీ పండుగ జరుపుకున్న రత్న నగర్ కాలనీ అధ్యక్షులు సంగ్రామ్



నగర నిజం ప్రతినిది/ కొత్తపేట: కొత్తపేట డివిజన్ పరిధిలోని తన నివాసంలో పలు కాలనీ వాసులతో హోలి సంబరాల్లో పాల్గొన్న ,రత్ననగర్ కాలనీ అధ్యక్షులు సంగ్రామ్,మాట్లాడుతూ, సహజ సిద్ధమైన రంగులతో హోలీ సంబరాలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ,ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఆయన హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను ఒక్క తాటిపైకి తెచ్చే హోలీ పండుగ విశిష్టమైనదని అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ అధ్యక్షులు మంచి రాజేష్, ఏం. లక్ష్మారెడ్డి, బి. బలరాం,విశ్వనాథ్ వాడేకర్, ఎం. నారాయణ ,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులతో ,డివిజన్ నాయకులతో తన నివాసంలో వద్ద హోలీ పండుగ జరుపుకున్న కార్పొరేటర్ నాయి కోటి పవన్ కుమార్





నగర నిజం ప్రతినిధి /కొత్తపేట్ :హోలీ పండుగ సందర్భంగా కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ శ్రీ నాయికోటి పవన్ కుమార్ వారి ఇంటి వద్ద మున్సిపల్ కార్మికులతో పాటు డివిజన్ నాయకులు ప్రజలతో హోలీ పండుగ జరుపుకోవడం జరిగింది.సహజ సిద్ధమైన రంగులతో హోలీ సంబరాలను ప్రజలంతా జరుపుకోవాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మరికల్ శివాలయ అభివృద్ధికి విరాళం



నారాయణపేట,మార్చి 14, ( నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని మరికల్ శివాలయ అభివృద్ధి కోసం ఎలిగండ్ల గ్రామానికి చెందిన మోహన్ గౌడ్ 25 వేల రూపాయలను వీరశైవ లింగాయత్ మండల గౌరవ అధ్యక్షుడు బసవరాజుకి ఇవ్వడం జరిగింది.

# రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



నగర నిజం ప్రతినిధి/ ఆర్కేపురం : రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి పుట్టినరోజులు చిలుక ఉపేందర్ రెడ్డి ,మరెన్నో జరుపుకోవాలని, ,ఆయన నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ,ఉండాలని రాజకీయ జీవితంలో ప్రజల కొరకు ప్రజా సమస్యల పరిష్కారం కొరకు క్షేత్రస్థాయిలో పనిచేయాలని అప్పుడే ప్రజలు మనను తమ మనసుల్లో చిరస్థాయిగా నిలుపుకుంటారని అన్నారు.చిలుక ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం చిలుక ఉపేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

# -వ్యక్తి అదృశ్యం -
# సిద్ధంశెట్టి నరసింహ రాజు కోసం గాలింపు



కుంట్లూరు: ప్రజయ్ గుల్మోహర్ కాలనీలో నివసించే సిద్ధంశెట్టి నరసింహ రాజు (48) అనే వ్యక్తి తేదీ 11.03.2025 ఉదయం 11:00 గంటలకు కుంట్లూర్ వెళ్లనున్నానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరి అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.నరసింహ రాజు తల్లి సిద్ధంశెట్టి జయలక్ష్మి ఫిర్యాదు మేరకు, ఆయన వెళ్లేటప్పుడు తన మొబైల్ ఫోన్ ఇంట్లోనే ఉంచి వెళ్లినట్లు గుర్తించారు. సాయంత్రం అయ్యినా తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు కుంట్లూరు మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించారు. బంధువుల వద్ద కూడా విచారించినా ఏవైనా ఆచూకీ లభించలేదు.నరసింహ రాజు మానసిక వికలాంగుడు అని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఆయనకు ఒక తల్లి, ఒక కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు.జయలక్ష్మి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి, విచారణ ప్రారంభించారు. నరసింహ రాజు ఆచూకీ తెలిసిన వారు సమీప పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించగలరని తెలిపారు.

# వెంకమ్మగూడ గ్రామంలో హెులీ సంబరాల్లో పాల్గొన్న తాజా మాజీ సర్పంచ్ బుయ్యని రజనీత వీరేందర్ గౌడ్,





షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 14 నగర నిజం నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో హెులీ వేడుకలలో పాల్గొని తాజా మాజీ సర్పంచ్ బుయ్యని రజినిత వీరేందర్ గౌడ్, తాజా మాజీ వార్డ్ నెంబర్ గుండాల శోభారాణి వేణుగోపాల్ హాజరై హెులీ వేడుకల్లో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు యువకులను ,మహిళను ఉత్సహ పరుస్తూ హెులీ అందరి జీవితాల్లో రంగులు నింపుతూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వద్దే అంజయ్య, బుయ్యని శ్రీనివాస్ గౌడ్, మొగిలిగిద్ద దేవేందర్ గౌడ్, వడ్డే రవి, బియ్యని వెంకటేష్ గౌడ్, ఎం మహేందర్ గౌడ్, ఇటిక్యాల పాండు, గుండాల మల్లేష్, కుమ్మరి మల్లేష్, డ్రైవర్ సిద్దు, రాజేష్, మరియు చిన్నారులు యువకులను తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి అదృశ్యం
## ఢిల్లీలో చదువుకుంటున్నానని చెప్పి
## నగరంలోనే ఉన్నట్లు బయటపడి



హైదరాబాద్, మార్చి 14: హయత్‌నగర్‌కు చెందిన 23 ఏళ్ల సభావత్ రంగస్వామి అదృశ్యమైన సంఘటన కలకలం రేపుతోంది. చదువుకోవడానికి ఢిల్లీ వెళుతున్నానని చెప్పిన అతను, అసలుగా అక్కడికి వెళ్లలేదని, హైదరాబాద్‌లోనే ఉన్నట్లు తాజాగా తెలిసింది.ఘటన వివరాలు:రంగస్వామి తన కుటుంబసభ్యులకు సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్నానని తెలియజేసి, కొత్త మోటార్ సైకిల్ తీసుకుని ఆరు నెలల క్రితం ఇంటి నుండి బయలుదేరాడు. తన అక్క సభావత్ వర్షాకు తరచుగా ఫోన్ చేసి ఢిల్లీలోనే ఉన్నానని చెప్పేవాడు. అయితే, ఇటీవల అతని తల్లిదండ్రులు అతని గురించి ఆరా తీయగా, రంగస్వామి హైదరాబాద్‌లోనే ఉన్నట్లు తేలింది.ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అతని ఫోన్ చేయగా, అది ఆఫ్‌లో ఉండటంతో వారి అనుమానం మరింత బలపడింది. దీంతో తల్లిదండ్రులు హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.రంగస్వామి ప్రస్తుతం ఎక్కడ ఉన్నాడో తెలియక కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. పోలీసులు అతని ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# వెంకమ్మగూడ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బండ గణేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ వార్డ్ సభ్యులు గుండాల సాములయ్య



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 14 నగర నిజం నందిగామ మండలం పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మరియు మాజీ వార్డు నెంబర్ గుండాల సాములయ్య గ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు బండ గణేష్ జన్మదిన సందర్భంగా శాలువలతో ఘనంగా సన్మానించి వారితో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ వార్డు నెంబర్ గుండాల సాములయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు చిర్ర నర్సింలు, గ్రామ కమిటి అధ్యక్షుడు వద్దె శ్రీను, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొగిలిగిద్ద దేవేందర్, వద్దె కృష్ణయ్య, బండ మల్లేష్, కుమ్మరి సాములయ్య, మొగిలిగిద్ద మాధవులు, మొగిలిగిద్ద మురళి, ఇటికల సురేష్, మరెపల్లి శేఖర్, బుయ్యని సురేష్, గుండాల శ్రీశైలం, గొరిగే శంకర్, గుండాల నరేష్, గుండాల ప్రవీణ్ గుండాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణంలో ఆట పాట డ్యాన్సులతో ఘనంగా హెూలీ వేడుకలు

- జిల్లా ఎస్పీతోపాటు జిల్లా పోలీసు సిబ్బంది జర్నలిస్టులు
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ జిల్లా ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలుపుతూ వేడుకల్లో పాల్గొన్నారు







వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 14 (ప్రతినిధి ఎర్రమను బాలరాజు)వనపర్తి మార్చి శుక్రవారం రోజున జిల్లా పోలీసు కార్యాలయముకు చేరుకున్న అధికారులు సిబ్బంది ముందుగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ కి అధికారులు, సిబ్బంది రంగులు పూయడంతో ప్రారంభమైన హెూలీ సంబురాల్లో ఎస్పీ తో పాటు డీఎస్పీలు,సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, సిబ్బంది సైతం తమ స్థాయిలను మరిచి హెూలీ సంబురాల్లో మునిగితేలారు. హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుపోవడంతో పాటు ఎస్పీని అధికారులు సిబ్బంది వారి భుజాలపై ఎత్తికొని పోలీసులు కేరింతతో . పండుగ వేళ సిబ్బందికి రంగులు రాసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. హెూలీ సంబురాలలో జిల్లాలోని పాత్రికేయులు మరియు సాహితి కళావేదిక ప్రతినిధులు పోలీసు కార్యాలయానికి చేరుకొని ఎస్పీ పరస్పర ఇరువురు రంగులు పూసుకొని హెూలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ఈ హెూలీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేకమైన స్థానం కలిగి రంగులతో సామాజిక ఐక్యతతో ఆనందాన్నివ్యక్తపరిచే పండుగగా ఆయన అభివర్ణించారు.ఇలా కలసి మెలసి ఆడటం వల్ల అందరికీ తమ బాల్యం గుర్తు వస్తుందని తన చిన్ననాటి విషయాలను కూడా ఆయన గుర్తుకు తెచ్చుకున్నారు. ఉట్టి కొట్టడం లాంటి ఒక వేడుకను నిర్వహించి అందులో విజేత అయిన కు ఐదు వేల రూపాయల నగదు బహుమతి ని ఎస్పీ రావుల గిరిధర్ అందజేశారు.ఇక ఈ హెూలీ పండుగ సందర్భంగా వనపర్తి జిల్లాల్లో ఎక్కడ ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడటం పోలీసుల బాధ్యత.కాబట్టి కొంతమంది పోలీసులు మాత్రమే ఈ హెూలీ ఉత్సవాలను జరుపుకుంటున్నామని అన్నారు. మిగతా పోలీసులు మొత్తం కూడా హెూలీ పండుగ రోజు శాంతి భద్రతలు లోపించకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటులో నిమగ్నమై ఉన్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి అదనపు ఎస్పీ, ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, వనపర్తి సిఐ, కృష్ణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, ఎస్సైలు, జర్నలిస్టులు, గుండ్రాతి మధు గౌడ్, మాధవరావు, కే, రవిశంకర్, రాజు, ప్రశాంత్, విజయ్, మన్యం, భాస్కర్, రవికాంత్, ఆంజనేయులు, దినేష్, మల్లికార్జున్, ఉపాధ్యాయులు పలుస శంకర్ గౌడ్, బైరోజు చంద్రశేఖర్, శ్రీనివాస్ రావు, పోలీసు సిబ్బంది, అధిక సంఖ్యలో హెూలీ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ అప్రజాస్వామికం

- జగదీష్ రెడ్డిని సభ నుండి సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం
- బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు జెర్కోని రాజు
- ఇబ్రహీంపట్నంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



ఇబ్రహీంపట్నం, మార్చి 14 ( నగరనిజం ) : ప్రభుత్వ అసమర్థతను అసెంబ్లీ వేదికగా ప్రశ్నించిన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని సమావేశాల నుంచి సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు జెర్కోని రాజు అన్నారు. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌ను తీవ్రంగా నిరసిస్తూ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతాంగ సమస్యలపై ఓ రైతుగా అసెంబ్లీలో పోరాడుతున్న ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం అన్నారు. ప్రజాక్షేత్రంలోకి రేవంత్ రెడ్డి వస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. సస్పెన్షన్‌కు భయపడేది లేదని ప్రజాక్షేత్రంలో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కొట్లాడుతామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పాలన చేతకాక, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల గొంతుకగా అసెంబ్లీలో నిలదీస్తూ ప్రజల పక్షాన ఉంటూ పోరాటం చేస్తున్న ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడం సిగ్గు మాలిన చర్య అని అన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ పాలనను గమనిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కంబాలపల్లి భరత్ కుమార్, బీఆర్ఎస్వి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి.రాజ్ కుమార్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఏనుగు భరత్ రెడ్డి, బీఆర్ఎస్వి అధ్యక్షులు శివసాయి, కరుణాకర్, కొత్త గణేష్, మనీష్ రెడ్డి, సురేష్, జలేందర్, కిరణ్, అఖిలేష్ గౌడ్, బన్నీ, సాయి, జైపాల్, ఉదయ్, వినోద్, యుగేందర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# చెంగిచెర్ల కృష్ణ నగర్ కాలనీలో ఘనంగా హెూలీ సంబరాలు

## హెూలీ వేడుకలలో పాల్గొన్న కొండకింది సురేందర్ రెడ్డి





మేడిపల్లి,మార్చ్14(నగరనిజం):బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచెర్ల కృష్ణనగర్ కాలనీలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలోకాలనీ పెద్దలు,మహిళలు, పిల్లలు కలిసికామ దహనకార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరంమిఠాయిలు పంచుకొని రంగులు చల్లుకుంటూహెూలీ సంబరాలుఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు కొండకింది సురేందర్ రెడ్డి,విద్యాశంకర్,నరసింహచారి,నరసింహ, లింగారెడ్డి లక్ష్మీకాంత్ తదితరులుపాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# అత్తాపూర్‌లో మహిళ ఆత్మహత్య

- అదనపు కట్నం కోసం భర్త వేధింపులు భరించలేక ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న స్వప్న
- మృతురాలు కర్ణాటక వాసిగా గుర్తింపు
- కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న అత్తాపూర్ పోలీసులు



స్వప్న (27) (ఫైల్ ఫోటో)



రాజేంద్రనగర్, మార్చి 14(నగరనిజం ప్రతినిధి):అదనపు కట్నం కోసం కట్టుకున్న భర్త పెట్టే వేధింపులు భరించలేక ఓ వివాహిత యువతి ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. మృతురాలు కర్ణాటక రాష్ట్రానికి చెందిన స్వప్న (27) గా పోలీసులు గుర్తించారు. తీవ్ర విషాదాన్ని నింపిన ఈ ఘటన రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని అత్తాపూర్ లో గురువారం రాత్రి చోటుచేసుకుంది. అత్తాపూర్ పోలీసుల కథనం ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లా లోని హలాసి ప్రాంతానికి చెందిన స్వప్న (27) కు 2022 జూన్ 20వ తేదీన అమరేష్ అనే వ్యక్తి తో కుటుంబ సభ్యులు వివాహం జరిపించారు. వివాహ సమయంలో 7 తులాల బంగారంతో పాటు ఇతర వస్తువులు కట్నకానుకలుగా సమర్పించి కూతురు పెళ్లిని ఘనంగా జరిపించారు. వివాహం అనంతరం దంపతులు ఇద్దరు బతుకుదెరువు కోసం హైదరాబాద్లోని బీహెచ్ఇఎల్ ప్రాంతానికి వలస వచ్చారు. కొంతకాలం పాటు అక్కడ నివాసమున్న వీరు ఆ తర్వాత 2023 లో అత్తాపూర్ ఇస్కాన్ టెంపుల్ సమీపంలోకి మారారు. ఈ పేరుకు అక్కడ అద్దె గదిలో నివాసం ఉంటున్నారు. వీరికి ప్రస్తుతం ఏడాదిన్నర పాప ఉంది. వివాహం అయ్యాక ఏడాది కాలం పాటు వీరి కాపురం అన్యోన్యంగానే సాగినప్పటికీ గడిచిన ఏడాదికాలంగా అదనపు కట్నం కోసం భర్తను వేధించసాగాడు అమ్రేష్. దీంతో స్వప్న కుటుంబ సభ్యులు 50 వేలు సమర్పించి కూతురు కాపురాన్ని చక్కదిద్దారు. ఆ తర్వాత కొంతకాలానికి మళ్లీ కట్నం తేవాలంటూ అమరేష్ భార్యను శారీరకంగా మానసికంగా వేధించసాగాడు. ఈ విషయంపై స్వప్నతో పాటు మీ కుటుంబ సభ్యులు పోలీసులకు 10 సార్లు ఫిర్యాదు చేయగా పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి ఇద్దరి మధ్యన రాజీ కుదిరించారు. అయినప్పటికీ అమరేష్ లో ఎలాంటి మార్పు రాలేదు. అదరపు కట్నం తేవాలంటూ తరచూ వేధిస్తుండడంతో భర్త వేధింపులు భరించలేకపోయిన స్వప్న... గురువారం నాడు భర్త ఇంట్లో లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. దీంతో ఏమి ఎరుగని నంగనాచి లా స్వప్న కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని తెలియజేశాడు. దీంతో హుటాహుటిన అత్తాపూర్ కు చేరుకున్న స్వప్న కుటుంబ సభ్యులు ఈ దారుణంపై అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. భర్త అమరేష్ అదనపు కట్నం కోసం పెట్టే వేధింపులు భరించలేకనే స్వప్న ఆత్మహత్య చేసుకున్నదని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్వప్న కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడు అమరేష్ పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ వాళ్ళ నాన్న పెద్ద పాండయ్య గౌడ్ 4వ వర్ధంతి సందర్భంగా ఎఫ్ సి ఎన్ వృద్ధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం





షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 14 నగర నిజం నందిగామ మండల టిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ వాళ్ళ నాన్న నాలుగో వర్ధంతి సందర్భంగా ఎక్స్ఎన్ ఉద్ధమాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈత గణేష్ హాజరై అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నందిగామ మాజీ ఉపసర్పంచ్ కుమార్ గౌడ్, చంద్రాంగూడ బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు విజేందర్ రెడ్డి, మరియు పరశురాం నాయక్, శ్రీకాంత్, శ్రీశైలం, మధు గౌడ్, కుమార్ గౌడ్, అరవింద్, ప్రేమ్ గౌడ్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చెయ్యడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

- ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిపై విమర్శలు చేయడం సిగ్గుచేటు
- బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు లాలగారి జంగయ్య



ఇబ్రహీంపట్నం, మార్చి 14 ( నగరనిజం ) : రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారనే నెపంతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని సభనుండి సస్పెండ్ చెయ్యదాన్ని బీఆర్ఎస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు లాలగారి జంగయ్య మండిపడ్డారు. ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... బీఆర్ఎస్ హయాంలో దళిత బంధు పథకంతో దళితుల జీవితాల్లో కేసిఆర్ వెలుగులు నింపాలని గుర్తు చేశారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో దళితులకు ఏమి చేశారో సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పాలన చేతకాక, ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా, ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల గొంతుకగా అసెంబ్లీలో నిలదిస్తూ ప్రజల పక్షాన ఉంటూ పోరాటం చేస్తున్న శాసన సభ్యుడిని సస్పెండ్ చేయడం సిగ్గు మాలిన చర్య అని ఎద్దేవా చేశారు ప్రశ్నించే గొంతుకలను నొక్కాలని ప్రయత్నం చేస్తే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సబ్జెక్టులలో ఎదుర్కొనే దమ్ములేక అసెంబ్లీ నుండి సస్పెండ్ చేస్తూ పాక్షిక ఆనందం పొందుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేయడం మానుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ తరఫున పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. రానున్న రోజుల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని ఆయన అన్నారు.

## బండోనిగూడ గ్రామంలో హెూలీ సంబరాల్లో వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు జాలగూడెం రాజు





షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 14 నగర నిజం నందిగామ మండల పరిధిలోని బండోనిగూడ గ్రామంలో గ్రామ పెద్దలు గ్రామస్తుల ఆధ్వర్యంలో వైభవంగా హెూలి సంబరాలు చేసుకున గ్రామ యువకులు రంగుల హెూలీ పండుగ, స్నేహం, ఆనందం నింపే రోజు.ప్రేమ, ఆనందం, స్నేహ బంధాలు మరింత బలపడే వేళ.రంగుల జల్లు కురిపిస్తూ, నవ్వులు పూయించే వేడుకకోపాలను మరిచి, కొత్త స్నేహాలకు రూపమిచ్చే పండుగ.హెూలీ మీ జీవితంలో సంతోషం, శాంతి తేవాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు జలగూడెం రాజు,తార్యా నాయక్,నర్స నాయక్, సుకువా నాయక్, వెంకట నాయక్, బుద్ధ నాయక్ రాము నాయక్,రాజు నాయక్, శంకర్ నాయక్,సూర్య నాయక్, రమేష్ నాయక్, డాక్యా నాయక్, నరేష్ నాయక్, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## -మార్చి 23 న భగత్ సింగ్ వర్ధంతి-

# ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కరపత్రిక ఆవిష్కరణ




వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 15(ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు)వనపర్తి పట్టణంలోని మార్చి 23న భగత్ సింగ్ 94 వర్ధంతి నేపథ్యంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కార్యాలయంలో భగత్ సింగ్ వర్ధంతి గోడ పత్రికలను శుక్రవారం నాడు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్ మాట్లాడారు.దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్ రాజ్గురు సుఖ్దేవ్ తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యజించారన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అని గర్జించిన భగత్ సింగ్ దేశ ప్రజల కోసం ఉరికొయ్యను ముద్దాడారని, ఆయన ఆశయ స్ఫూర్తితో సమాజ మార్పు కోసం కృషి చేయాలన్నారు. భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా క్రీడా పోటీలు, సెమినార్లు, చెకుముకి టాలెంట్ టెస్ట్ లు నిర్వహిస్తున్నారన్నారు. యువత డ్రగ్స్ మత్తుపదార్థాలకు బానిసలు కావద్దని, రాజకీయ నేతల స్వార్థ రాజకీయాల వలలో పడవద్దన్నారు. తాగుడు, మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు బానిసలను చేస్తున్నారన్నారు. దేశ ప్రగతి కోసం, అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం పోరాడాలన్నారు. మార్చి 23న జరిగే భగత్ సింగ్ వర్ధంతి ఉత్సవాల్లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఏఐవైఎఫ్ వనపర్తి జిల్లా ఇన్చార్జి రమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విష్ణు, చందు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేష్, వనపర్తి డివిజన్ కార్యదర్శి వంశీ, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా యువ నాయకుడు గుండాల వేణుగోపాల్ జన్మదిన వేడుకలు పెద్ద ఎత్తున గజమాలతో సత్కరించిన వెంకమ్మగూడ గ్రామస్తులు







షాద్నగర్ ప్రతినిధి మార్చ్14 నగర నిజం నందిగమ మండల పరిధిలోని వెంకమ్మగూడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండాల వేణుగోపాల్ జన్మదిన సందర్భంగా గజమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించి వారికి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వెంకమ్మగూడ గ్రామస్తులు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామస్తులు దేవుడు కృపతో చల్లగా ఉండాలని కోరారు నూరేండ్లు చల్లగా ఉండాలని గ్రామస్తులు తెలిపారు గ్రామానికి ఎన్నో సేవా కార్యక్రమం నిర్వహించారని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు, భారీ ఎత్తున గుండాల వేణుగోపాల్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.



# స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిథ్యం కోసం

### కొత్తకోట మండలం - చిన్న చింతకుంట -గోపాల్ పెట్ మండలాలలో విజయవంతంగా సంతకాల సేకరణ



వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 15(ప్రతినిధి ఎర్రమను బాలరాజు)చట్ట సాధనకై దశలవారీగా ఉద్యమం బడ్జెట్లో పెన్షన్ పెంపు కోసం నిధులు కేటాయించాలి ,ఎన్ పి ఆర్ డి వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపు నరసింహ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గ్రామపంచాయతీ మున్సిపాలిటీ మండల జిల్లా పరిషత్తులలో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేయడానికి వీలుగా ప్రత్యేక చట్టం చేయాలని వనపర్తి జిల్లా వ్యాప్తంగా మండలాల్లో మునిసిపాలిటీలో వికలాంగుల ప్రాధానిత్య కోసం చట్ట సాధనకై ఉద్యమం కోసం వికలాంగుల హక్కుల జాతీయ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపు నరసింహ ఆధ్వర్యంలో అన్ని మండలాల్లో వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ లక్ష సంతకాల సేకరణ భాగంగా గురువారం నాడు వనపర్తి జిల్లా కొత్తకోట మండలం గోపాల్పేట మండలం చిన్న చింతకుంట మండలం కేంద్రంలో మరియు వివిధ గ్రామాలలో సంతకాల సేకరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపు నరసింహ ఆయనతోపాటు మహిళా సంఘాలు మండల సభ్యులు గ్రామ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# చేగూర్ గ్రామంలో ఘనంగా హెూలీ సంబరాల్లో పాల్గొన్న బంటారం మల్లేష్ గౌడ్



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 14 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో హెూలీ పండుగ సాంప్రదాయ పద్ధతిలో పొడి రంగులతో హెూలీ పండుగ ఘనంగా జరుపుకున్నారు ఈ పండుగను ఉద్దేశించి బంటారం మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ చేగూర్ హిందూ దేవాలయాల కమిటీ ఆధ్వర్యంలో చాలా సాంప్రదాయంగా హెూలీ వేడుకలు జరిగాయి చాలా సంతోషకరమైన విషయం ఎప్పుడు ఇలానే సంప్రదాయంగా జరుపుకోవాలని అన్నారు అందరి జీవితాలలో రంగులు నిండాలని రంగుల మయం కావాలని గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.చేగూర్ హిందూ దేవాలయాల కమిటీ చైర్మన్ మరియు సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# శాసనసభ నుంచి జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ సరికాదు

- ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తారా..?
- ప్రభుత్వంపై కొత్తపల్లి మాజీ సర్పంచ్ ఎండీ హబీబుద్దీన్ ఫైర్



ఇబ్రహీంపట్నం, మార్చి 14 ( నగరనిజం ) : ప్రజల పక్షాన సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని అర్ధాంతరంగా సభ నుంచి సస్పెండ్ చేయడం సరికాదని కొత్తపల్లి తాజా మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు ఎండీ హాబీబుద్దీన్ అన్నారు. రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారనే నెపంతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని సభనుండి సస్పెండ్ చెయ్యడాన్ని బీఆర్ఎస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని మండిపడ్డారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... బీఆర్ఎస్ హయాంలో దళిత బంధు పథకంతో దళితుల జీవితాల్లో కేసిఆర్ వెలుగులు నింపాలని గుర్తు చేశారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో దళితులకు ఏమి చేశారో కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పాలన చేతకాక, ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా, ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల గొంతుకగా అసెంబ్లీలో నిలదిస్తూ ప్రజల పక్షాన ఉంటూ పోరాటం చేస్తున్న శాసన సభ్యుడిని సస్పెండ్ చేయడం సిగ్గు మాలిన చర్య అని ఎద్దేవా చేశారు ప్రశ్నించే గొంతుకలను నొక్కాలని ప్రయత్నం చేస్తే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సబ్జెక్టులలో ఎదుర్కునే దమ్ములేక అసెంబ్లీ నుండి సస్పెండ్ చేస్తూ పాక్షిక ఆనందం పొందుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేయడం మానుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ తరఫున పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. రానున్న రోజుల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని ఆయన అన్నారు. వెంటనే ఆయనపై విధించిన సస్పెన్షన్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

# హోలీ పేరుతో మధురానగర్‌లో అర్ధ నగ్నంగా యువకుల హంగామా

- ఉదయం నుండి సాయంత్రం 4 వరకు దుస్తులు విప్పి హంగామా సృష్టించిన యువకులు
- యువకుల హంగామా తో తీవ్ర ఇబ్బందులు పడ్డ మహిళలు



రాజేంద్రనగర్, మార్చి 14(నగరనిజం ప్రతినిధి):హెూలీ సంబరాల పేరుతో రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ మధుర నగర్ కాలనీలో కొందరు యువకులు హంగామా సృష్టించారు. దుస్తులు విప్పి అర్ధ నగ్నంగా కాలనీలో వీరంగం సృష్టించారు. హెూలీ వేడుకల పేరుతో అర్ధ నగ్నంగా యువకులు సృష్టించిన అంగామాతో కాలనీకి చెందిన మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మధురా నగర్ కాలనీలో శుక్రవారం నాడు హెూలీ సంబరాలను స్థానిక ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అయితే హెూలీ సంబరాల పేరుతో కొంతమంది యువకులు సృష్టించిన హంగామా కాలనీవాసులను ఇబ్బందులకు గురి చేసింది. హెూలీ వేడుకల పేరుతో కేరింతలు కొడుతూ దుస్తులు విప్పి అర్ధ నగ్నంగా కాలనీ వీధుల్లో సంచరిస్తూ హల్చల్ సృష్టించారు. సాధారణంగా హెూలీ వేడుకలు ఉదయం నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారు. అయితే మధురానగర్ కాలనీలో యువకులు ఉదయం నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు హంగామా కొనసాగించారు. సోయి లేకుండా దుస్తులు విప్పి అర్ధ నగ్నంగా కాలనీ పురవీధుల్లో సంచరిస్తూ హంగామా సృష్టించారు. హెూలీ వేడుకల పేరుతో అర్ధనగ్నంగా యువకులు సృష్టించిన అంగమాతో కాలనీకి చెందిన మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. యువకులు హంగామాలు చూసి ఇంటి నుండి బయటకు రావడానికి మహిళలు అవస్థలు పడ్డారు.

**ఆకతాయిలపై చర్యలు తీసుకోవాలి - కాలనీవాసుల డిమాండ్**

హెూలీ సంబరాల పేరుతో అర్ధ నగ్నంగా కాలనీలో హంగామా సృష్టించి మహిళలకు తీవ్ర అసౌకర్యం కల్పించిన యువకులపై అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు. యువకులు సృష్టించిన హంగామా వల్ల సాయంత్రం నాలుగు గంటల వరకు మహిళలు ఇంటి నుండి బయటకు రావడానికి భయపడ్డారని పలువురు కాలనీవాసులు వాపోయారు. మరోవైపు అర్ధ నగ్నంగా యువకులు సృష్టించిన హంగామాను కొందరు కాలనీవాసులు తమ మొబైల్ ఫోన్లలో చిత్రీకరించి సోషల్ మీడియా వేదికగా వైరల్ చేశారు.

# చేగూర్ గ్రామంలో హెూలీ సంబరాల్లో పాల్గొన్న మాజీ సర్పంచ్ మామిళ్ళ పాండయ్య,



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 14 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్ మామిళ్ళ పాండయ్య ,హెూలీ పండుగ సందర్భంగా హిందూ సోదరులతో కలసి హెూలీ సంబరాలలో పాల్గొన్నారు..అందరూ సంప్రదాయ రంగులుతో హెూలీ జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల జంగయ్య, అన్నారం రాజు గౌడ్, రేనట్ల శ్రీనివాస్ గౌడ్, మంగలి చంద్రమౌళి, సోల్ పెట్ శేఖర్ గౌడ్, అన్నారం శ్రీనివాస్ గౌడ్, వడ్ల శేఖర్ చారి, మరికల్ ప్రశాంత్ గౌడ్, బుగేష్, రాజు, చిన్న గోస్తి రవి, హిందూ ధర్మం భక్తులు పాల్గొన్నారు.

# శాసన సభ నుంచి జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ సరికాదు

- ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తారా..?
- జగదీశ్ రెడ్డిపై విధించిన సస్పెన్షన్ ను ఎత్తివేయాలి
- కుంట్లూర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పెద్దిటి శ్రీనివాస్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, మార్చి 14 ( నగరనిజం ) : ప్రజల పక్షాన సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని అర్ధాంతరంగా సభ నుంచి సస్పెండ్ చేయడం సరికాదని కుంట్లూర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పెద్దిటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారనే నెపంతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని సభనుండి సస్పెండ్ చెయ్యడాన్ని బీఆర్ఎస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని మండిపడ్డారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... బీఆర్ఎస్ హయాంలో దళిత బంధు పథకంతో దళితుల జీవితాల్లో కేసిఆర్ వెలుగులు నింపాలని గుర్తు చేశారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో దళితులకు ఏమి చేశారో కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పాలన చేతకాక, ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా, ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల గొంతుకగా అసెంబ్లీలో నిలదిస్తూ ప్రజల పక్షాన ఉంటూ పోరాటం చేస్తున్న శాసన సభ్యుడిని సస్పెండ్ చేయడం సిగ్గు మాలిన చర్య అని ఎద్దేవా చేశారు ప్రశ్నించే గొంతుకలను నొక్కాలని ప్రయత్నం చేస్తే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సబ్జెక్టులలో ఎదుర్కునే దమ్ములేక అసెంబ్లీ నుండి సస్పెండ్ చేస్తూ పాక్షిక ఆనందం పొందుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేయడం మానుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ తరఫున పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. రానున్న రోజుల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని ఆయన అన్నారు. వెంటనే ఆయనపై విధించిన సస్పెన్షన్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

# హెూలీ సంబరాల్లో పాల్గొన్న చిన్నారులు



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 14 నగర నిజం నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో హెూలీ పండుగ సందర్భంగా చిన్నారులు హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు పాల్గొన్నారు.

# అల్కాపూర్ 12లో ఓరోడెంట్ డెంటల్ క్లినిక్‌లో మెరుగైన దంత వైద్య సేవలు






ఆర్కే పురం/నగర నిజం : ఆర్కే పురం డివిజన్ పరిధిలోని అల్కాపురి రోడ్ నెంబర్ 12 లో డాక్టర్ వై.సి కృష్ణ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఓరోడెంట్ డెంటల్ క్లినిక్ లో మెరుగైన డెంటల్ వైద్య సేవలు అందుబాటు ఫీజుతో చేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వై.సి కృష్ణ మాట్లాడుతూ... మావద్ద అధునాతన పరికరాలతో అపార అనుభవంతో దంత సమస్యలకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. గత 15 ఏళ్ల నుండి ఇక్కడ దంత వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. లాభాపేక్షతో ఈ క్లినిక్ ను స్థాపించలేదని ఒక సోషల్ ఓరియెంటెడ్ గా అందుబాటు ఫీజుతో జెన్యూన్ ట్రీట్మెంట్ అందించేందుకు ఇక్కడ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ పరిసర ప్రాంత ప్రజలు మీకు ఏమైనా దంత సమస్యలు ఉంటే ఇక్కడ చికిత్స చేయించుకోగలరని కోరారు. మరిన్ని వివరాల కొరకు గూగుల్లో ఓరోడెంట్ డెంటల్ క్లినిక్ అని టైప్ చేస్తే పూర్తి వివరాలు తెలుస్తాయని అన్నారు. ఫోన్ ద్వారా అయితే 9618308638 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు. ఇక్కడ దంత వైద్య సేవలు చాలా ఓపికతో చాలా కేరింగ్ తో అపారమైన అనుభవంతో దంత వైద్య సేవలు చేస్తారని అక్కడ ట్రీట్మెంట్ తీసుకున్న పేషంట్స్ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# చిలుకూరులో అంబరాన్నంటిన సంబరాలు హెూలీ సంబరాల్లో యువకులు



మొయినాబాద్ మార్చి 14 (నగర నిజం) : మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరు గ్రామంలో గ్రామంలో అంగరంగ వైభవంగా హెూలీ సంబరాలు అంబరాన్ని అంటాయి గ్రామంలో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు కుల మతాలకు బేధం లేకుండా ఘనంగా జరుపుకుంటారని ఈ హెూలీ సమయంలో పెద్దలు చిన్నారులు అన్ని వయసుల వారు రంగులతో తడిచి ముద్దయ్యారు రంగులు పువ్వులు ఒకరిపై ఒకరు చల్లుకోవడం వల్ల స్నేహ బంధాలు ప్రేమ సౌభాగ్యాలు పెరుగుతుందని హెూలీరంగులతో రంగులు చల్లుకోవడం వలన మరింత ప్రేమ ప్రేమ భావం పెరుగుతుందని గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో రంగులమయంతో సంతోషంగా ఉండాలని ప్రజలందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు ఒకరికొకరు తెలుపుకున్నారు ఘనంగా హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. హెూలీ రంగుల కేళి అంటూ యువకులు చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా అందరూ ఆనందంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హెూలీ శుభాకాంక్షలు ఒకరికొకరు తెలుపుకున్నారు. చిలుకూరులో శుక్రవారం నాడు హెూలీ సంబరాలు అంబరాన్ని తాకాయి. తెల్లవారుజాము నుంచే పట్టణంలో పురవీధులలో యువత పెద్ద ఎత్తున బయటకు వచ్చి హెూలీ సంబరాలు చేసుకున్నారు. గురువారం రాత్రి కముని దహన కార్యక్రమంలో ప్రతివాడలలో యువత పెద్దలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ రంగుల హేలిలో అందరూ కలిసి ఆనందంగా జరుపుకున్నారు.రంగుల పండుగ హెూలీ, అందరి జీవితాలను రంగులతో నింపాలని ఈ హెూలీ నాడు కష్టాలన్నీ తొలగిపోవాలని జీవితం ఆనందమయం కావాలని ప్రతి ఒక్కరు కోరుకున్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE